"ఏమిటా వెందుకయ్యా?" తల వంచుకుని చదువుకుంటున్న అయ్యగా ర్నడిగింది నరసమ్మ.

"ఊఁ" లన్నారు అయ్యగారు తల ఎత్తకుండా, పుస్తకం లోంచి చూపు తిప్పకుండా, నరసమ్మ ప్రశ్నకి సమాధానం చెప్పకుండా.

"ఏటో చెప్పు జేగీ. అవతల అంట్లు తోవుకోవాల" అని తొందర పెట్టింది నరసమ్మ.

సమాధానంగా అయ్యగా రీసారి "ఊఁ...ఊ"అన్నారు.

అయ్యగారు పడుచు పేరుగల ముసలి వారు.

ఆయన్ని చూడక ముందు నిఖిల్ అన్న పేరును బట్టి ఆయన ఉంగరాల జుట్టు, నవ్వే కళ్ళూ-- పాతికేళ్ళ వయసున్న కుర్రా డనుకుంటారు ఎవరైనా. మూడేళ్ళలో రిటైరు కాబోతున్న లడ్వొకేట్ అనుకోరు. తీరా ఆయన్ని చూసిన తరవాత ఇంత పెద్ద మనిషికి అంత పడుచు పేరా అని ఆశ్చర్యపోతారు.


ఆయన్ని చూసిన తరవాత ఆయన గదిలో బీరువా నిండా ఉన్న పుస్తకాల కేసి చూసిన వారెవరైనా ఆ పుస్తకాలన్నీ ఆయన తప్పనిసరిగా చదివేశా రనే అనుకుంటారు. అది నిజమే.

ఆయన మార్క్సుని మింగేశాడు. (ఆ తరవాత ఊసేశాడ నుకోండి. అది వేరే సంగతి.)

ఆయన షేక్స్‌పియర్‌ని నమిలేశాడు. బెర్నార్డ్ షాని విస్కీలా తాగేశాడు. కీట్సు, షెల్లీ ఇత్యాదుల్ని ఊది పారేశాడు. అందుచేత గొప్ప గొప్ప వారికి తప్పనిసరిగా ఉండే పరధ్యాన్నం, లేక మతి మరుపు ఆయనకూ ఉంది.

నిఖిల్‌గారికి వంద రూపాయల నోటుకి చిల్లర కావాల్సి వచ్చింది అర్జంటుగా. చిల్లర సంపాదించడం కోసం


# చిల్లర రాళ్ళు



పి. శ్రీనివాస శాస్త్రి


సరసమ్మని పిలుద్దాం అనుకున్నారు. ఐతే ఆ సంగతి మరిచిపోయారు.
తాను చదువుతున్న ఇంగ్లీషు పుస్తకంలో ఒక వాక్యంలో [illegible] ప్రశ్నకి [illegible] "[illegible] దొరకినగా రూపాయలలో ఎంత?" అని ఆలోచించి, "దాదాపు పంద రూపాయ లుంటుంది" అని సమాధానం చెప్పుకుని చటుక్కున పంద రూపాయల నోటికి చిల్లర రావాలన్న సంగతి గుర్తుతెచ్చుకుని, 'సరసమ్మా' అని మనిషిని ఉద్దేశించి ఓ కేక వేశారు. సరసమ్మ వచ్చింది. కానీ దాని రాకను నిశర్గారు పట్టించుకో లేదు. దాన్ని తాను పిలిచిన సంగతే మరిచిపోయారు. చదువుతున్న పుస్తకంలో నిండా మునిగి పోయారు.
సరసమ్మ చిన్న దగ్గుతో తన ఉనికిని గుర్తు చేయగానే ఆయన పుస్తకం లోంచి చూపు మరల్చకుండా "చిల్లర కావాలి" అని గంభీరంగా [illegible] అన్నారు [illegible]
సరసమ్మ [illegible] పుస్తకం లోంచి తొంగి చూస్తున్న


# ఇప్పుడు, పేరాచ్యూట్ స్వచ్ఛతా ముద్రకోసం చూడండి.




## ఎందుకంటే ఈ కొబ్బరినూనె అతి స్వచ్ఛమైనది.

ప్రతి పేరాచ్యూట్ కొబ్బరినూనె టిన్ను పైనా ఈ స్వచ్ఛతా ముద్ర ఉంటుంది. స్వచ్ఛమైన, వడకట్టబడిన నూనె కావాలంటే అదే మీకు హామీ. ఈ నూనె కేరళ తీరంలోని అతి నాణ్యమైన కొబ్బరి కురిడీలను ఎండబెట్టి తయారు చేయబడింది. అందువల్ల కురిడీలోని ప్రకృతి సిద్ధమైన శ్రేష్ఠత మీకు లభిస్తుంది.




# పేరాచ్యూట్
## కొబ్బరినూనె

చెట్టునుంచి ప్యాక్ వరకూ, త్రోవ పొడవునా స్వచ్ఛమైనది.

CASBO—61—203—Tel

వంద రూపాయల నోటు పుచ్చుకుని వీధిలోకి ప్రవేశించింది.

రోడ్డుమీద నడుస్తోంది చేతిలో వంద రూపాయల నోటుతో.

నరసమ్మది సరిగా పాతికేళ్ళ వయసు. కాని అలా కనిపించదు. ఆడవాళ్ళ వయసునుమించిన పెద్దవాళ్ళుగా కనిపించే వయసులో ఉన్న నరసమ్మ పీలగా, సన్నగా, నల్లగా చీడ పట్టిన కరివేపాకు చెట్టులా ఉంటుంది.

ఆ సమయంలో ఆమె చేతిలో వంద రూపాయల నోటు కేసి చూసిన వారు రాజభోగాలతో ఉండాల్సిన మనిషిని పేదరికంలో చూసినట్టు ఫీలవుతారు. కుబేరుని ఇంటిలో కాపురం చేయాల్సిన అందాల రాశిని జాలి జాలిగా చూసినట్టు చూస్తారు.

కొత్త సినిమాకి డబ్బులు సంపాదించడం ఎలాగా అని ఆలోచిస్తూ పోతున్న స్టూడెంటు కుర్రాడొకడు నరసమ్మ చేతిలో వంద రూపాయల కేసి అలాగే చూసి బాధ పడిపోయాడు.


వాడలా తన చేతిలో వంద రూపాయల నోటుని కన్నార్పకుండా చూసినందుకు చాలా సంతోషపడింది నరసమ్మ.

"ఏటలా సూత్తన్నాడు ఎదవ—చింకిరి కళ్ళేసుకుని" అని మనసులో తిట్టుకున్న నరసమ్మ—"ఇంకా బాగా సూస్కో ఎదవ" అనికూడా అనుకుని వంద రూపాయల నోటుని ఠీవిగా, గొప్పగా, దర్జాగా మడత విప్పి పైకెత్తి పట్టుకుంది.

అంతలో ఎదురుగుండా ఇద్దరు మెరుపు తీగల్లాంటి—కాదుకాదు నరసమ్మ మనసులో మాట చెప్పాలంటే నిండా డబ్బు ఉన్న పర్సుల్లాంటి ఇద్దరమ్మాయిలు కనిపించారు.

అందంగా, ఆరోగ్యంగా ఉండే తన వయసు ఆడవాళ్ళంటే నరసమ్మకి మొగాళ్ళని చూసినంత సిగ్గు. వాళ్ళు డబ్బున్న వాళ్ళంటే కొంచెం అసూయ కూడాను. వాళ్ళలా పుట్ట లేదని కాదు— వాళ్ళలా కనీసం ఒక్క రోజు ఒక్క గంటకూడా బతకలేనని తెలిసినందుకు.

నరసమ్మ ఆ పాపల్ని చూసి అలాగే ముందు సిగ్గు పడినా, ఆ తరవాత తన చేతిలో వంద రూపాయల నోటుని వాళ్ళకు కనిపించేలా పట్టుకుని, వాళ్ళ ముఖాలు దాన్ని చూడగానే ఏ రీతిగా మారిపోయాయో వాటంగా చూసి మనసులో తృప్తి పడింది. వాళ్ళు తన చేతిలో వంద రూపాయల నోటుని చూసి కించిత్తు అసూయ చెందారని నరసమ్మ నిశ్చయంగా అనుకుంది. అందువల్ల కలిగిన ఆనందంతో చిన్నగా తనలో తానే నవ్వుకుంది. ఒక్క క్షణం పాటు




ప్రపంచాన్ని తన ముందు మోకరిల్లే అవకాశం కల్పించినందుకు "ఒయ్య గోరికి" నరసమ్మ దండం పెట్టుకుంది.

"తనది కాని డబ్బే తన కింత గౌరవాన్ని ఆపాదించిందే... ఈ డబ్బే కనక తనదైతే..." అన్న ఆలోచన వచ్చింది దానికి.

ఈ వంద రూపాయల నోటు పుచ్చుకుని పారిపోతే... అవును, పారిపోతే

* * *

"సరోజా... విశాలాక్షీ, రామారావ్! మీ రంతా ఇలా రండి."

విఠల్‌గారు తన సంతానాన్ని గట్టిగా ఓ సారి కేక వేసి పిలిచారు.

ఆయన అలా పిలిచారంటే ఏదో చీవాట్లు పెట్టడానికే నని ఆయన సంతానానికి తెలుసు.

అందుచేత వాళ్ళు హడలిపోతూ బిక్క చచ్చిన ముఖాలతో వచ్చి నిశ్శబ్దంగా తండ్రి ముఖంలోకి చూస్తూండి పోయారు గోడ కానుకుని.

విఠల్‌గారు ఓ సారి తీక్షణంగా ముగ్గురి ముఖాల్లోకి చూశారు. ఆ తరవాత చాలా మెల్లగా, చిన్నగా, సౌమ్యంగా, మెత్తని తిట్టులా అడిగారు.

"ఎవరు తీశార్రా వంద రూపాయల నోటు?" తండ్రి నోటి మీదుగా ఆ ప్రశ్న వస్తుందా అని ఎదురు చూస్తున్న పిల్లలు ముగ్గురూ ఒక్క సారిగా అన్నారు—"తియ్యలేదు. తియ్య లేదు. తెలీదు. ఏమో, నాకు తెలీదు" అని.

విఠల్‌గారు చేత్తో గెడ్డం రాసు కుంటూ మళ్ళీ తీక్షణంగా వాళ్ళ ముఖాల్లోకి చూసి "సరే, వెళ్ళండి" అన్నారు.

వాళ్ళు అమ్మని పిలుచుకొచ్చారు.

"ఏమిటండీ— వంద రూపాయల నోటు పారేశారా?" అంటూ ఆవిడ ఇందాకా విఠల్‌గారు పిల్లల కేసి చూసిన తీక్షణమైన చూపుతో భర్త కేసి చూసింది.

"పారెయ్యలేదు. ఎక్కడో పెట్టాను. ఎవరో తీశారు" అన్నారు విఠల్.

"బాగుంది వరస." భర్త పరధ్యాన్నం మీద తన కున్న వెయ్యి టన్నుల చిరాకునీ ఆ ఒక్క పదంలోను ఇరికించి పలికింది కాంతమ్మ.

విఠల్ గారు తాను వంద రూపాయల నోటు ఎక్కడ పెట్టింది గుర్తు తెచ్చు కోవడం కోసం దీర్ఘంగా ఆలోచిస్తూ "ప్చ్" అనుకుంటూ నుదురు కొట్టు కుంటూ పచార్లు ప్రారంభించారు.

కాంతమ్మ ఈలోగా ఆ గదిలో అల మార్లు వెతికింది. సోఫాలు వెతికింది. సొరుగులు లాగి చూసింది. టేబుల్ మీద పుస్తకాల్ని ఒకటికి పదిసార్లు పేజీలు తిప్పి చూసింది. కుర్చీలు దులిపి చూసింది. అంతా చూసి "అసలు మీ దగ్గర వంద రూపాయల నోటంటూ ఉందా? లేకపోతే ఉందనుకొని అది కనపడడం లేదనీ, ఎక్కడో పోయిందనీ అనుకొం టున్నారా?" అని ప్రశ్నించింది.

అందుకు విఠల్‌గారు చిరాగ్గా ముఖం పెట్టి— "ఉందే, బాబూ! ఇందాకా చిల్లర మార్పిద్దామని కూడా అనుకున్నాను" అని చటుక్కున తాను వంద రూపాయల చిల్లర కోసం నరసమ్మని పిలిచిన సంగతి గుర్తు తెచ్చుకొన్నారు.

"అవును. నరసమ్మని చిల్లర మార్చు మని చెప్పడానికి పిలిచాను. ఏదీ ఎక్క డుందదీ?" అని అడిగారు భార్యను.

ఈ వంద రూపాయల నోటు పుచ్చు కుని ఇప్పటి కిప్పుడు పారిపోతే చాలా బాగుంటుంది అని తీర్మానించుకుంది నరసమ్మ.

ఇంట్లోకి నెలంతా సరిపడా సరుకులు, కుర్రోడికి ఓ లాగూ, చొక్కా, కుర్రదానికి ఓ పరికిణీ, పెనిమిటికి ఓ తువ్వాలూ, కిర్రుచెప్పులూ కొనుక్కో వచ్చు. ముఖ్యంగా సరుకుల కొట్లో ఇరవై రూపాయల బాకీ తీర్చేయవచ్చు.

మరి తనకి... తనకేం కొనుక్కోవాలి? చాలా చాలా తీరని కోరికలు గుర్తు కొచ్చాయి. మొన్న రావులమ్మ కొనుక్కున్న ఏభై రూపాయల కొత్త కోకలాంటిది తాను కొనుక్కోవచ్చు. దాని మొగుడు కంట్రాక్టాఫీసులో ప్యూను. ఆఫీసటిలా టోళ్ళంతా "సెన్... లోపలి కెళ్ళాకి కీల్లేదు..." అని గేటుకాడ అడ్డేస్తాట్ట. రావులమ్మ గొప్పగా చెబుతుంది. వాడికి రెండొందల యాభై జీతంట. గేటు కాడ మామూళ్ళు గిడతాయట. అందుకని రావులమ్మ తనతో సరిగా మాటాడదు. మాటాడి నవ్వు దెల్లా మొగుడి గురించేతప్ప మరోటి మాటాడదు.

అది కొన్న కొత్త కోక లాటిదే తాను కొని దాని పొగరణచాలని నరసమ్మ అను కొన్నప్పటికీ రాకరాకసంపాదించిన,డబ్బులో సగం పక్కింటి రావులమ్మ పొగరణచ డానికే ఖర్చు చేయడం ఇష్టంలేక ఆ ఆలోచనని అంతటితో విరమించింది.

తనకి చాలా కాలంగా ఓ కోరికుంది. స్నానం చేసి ఉతికి ఆరేసిన చీరా, రవికా తొడుక్కొని, మల్లె పూల జడ అల్లు

కొని ఫోటో తీయించుకోవాలని— ఆ రాళ్ళ ముక్కుపుడకతో మెరుగున్న...

ఈ వంద రూపాయల్నీ మొగుడికీ, పిల్లలకీ పోగా మిగిలిన దానితో "ఒక్క సుట్టు". ఆ కోరిక తీర్చుకోవచ్చు.

అలా అనుకోగానే దాని కళ్ళు ఆనందంలో ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. క్షణకాలమే. ఆ తరువాత మరి దానికి పోలీసులు గుర్తు కొచ్చారు. వాళ్ళ ఎర్ర టోపీలు గుర్తు కొచ్చాయి. బుర్ర మీసాలు గుర్తు కొచ్చాయి. బండ బూట్లు గుర్తు కొచ్చాయి. జైళ్ళు గుర్తు కొచ్చాయి. వాటి కటకటాలు గుర్తు కొచ్చాయి.

"దొరికిపోతే ఇంకేమున్నా ఉందా ?" అని మనసులో భయపడింది. ఆ భయం మాటున కూడా ఈ వంద రూపాయల నోటు పుచ్చుకొని ఎక్కడి కన్నా పారిపోవాలన్న ఆలోచన మెల్లగా కదులుతూ శక్తిని పుంజుకుంటూంది దాని మనసులో.

అంతలో ఎదురుగా మందులకొట్టు కనిపించింది.

తాను విఠలయ్యగారింట్లో పని మనిషిగా చేరి రెండు నెలలే అయింది. ఈ రెండునెలల్లోనూ అయ్యగారింట్లోకి మందులు కావాలంటే అక్కన్నించే పట్టు కొచ్చేది తప్ప ఒకటి రెండుసార్లు చిల్లర మార్చింది. ఎప్పుడూ పదీ, ఇరవై తప్ప వంద రూపాయల నోటు చిల్లర మార్చలేదు. అసలు ఈ వంద రూపాయల నోటుని చూసి చాలాకాలమైంది కూడా. ఎప్పుడెప్పుడో తన పెళ్ళి ఖర్చు కోసం తండ్రి ఉన్న ఒక్క గేదె కాస్తా అమ్మితే ఇటువంటి రెండు వందల రూపాయలు పట్టుకొచ్చాడు. అప్పుడు తను చూసింది వంద రూపాయల నోటుని. మళ్ళా ఆ తరువాత ఇదే చూడ్డం.

నరసమ్మ ఇలా ఆలోచిస్తూ యాంత్రికంగా కొట్టువేపు కదిలింది.

* * *

'పనిమనిషి ముందల్ని ఈ రోజుల్లో నమ్మడానికి వీల్లేదు. అసలే అది కొత్త పనిమనిషి. దానికి వంద రూపాయల నోటెందుకిచ్చారండీ మీరసలు ?" అని కాంతమ్మ విఠల్‌గారిని నిలదీసింది.

విఠల్‌గారు నీళ్ళు నములుతూ "నే నివ్వలేదు. ఇద్దామని పిలిచాను. అది వచ్చినట్లు గుర్తు. ఆ తర్వాత ఏమైందో తెలియదు" అని నసిగేశాడు.

"ఇంకేముందీ—ఆ నోటు పుచ్చుకుని ఉడాయించి ఉంటుంది. రేపు నిలదీసి అడిగితే నేను తియ్యలేదు పొమ్మంటుంది. దానిల్లెక్కడో ఏమిటో కూడా తెలియదు' అంది కాంతమ్మ ఉసూరుమంటూ.

"ఇదిగో.... ఈ విఠల్ అంటే ఏమనుకున్నావే? !...అంత తెలివిగా వదులుతానా దాన్ని ? దాని ఇల్లు కనుక్కోడం... దాని చరిత్రంతా చెప్పగలను. వంద రూపాయలూ కక్కిస్తాను" అన్నారు విఠల్ తన ముప్ఫయ్యేళ్ళ ప్లీడరు గిరిని గర్వంగా గుర్తు చేసు కొంటూ.

"ఆఁ ఆఁ...పట్టేస్తారు. అయినా ఈ నెలాఖరులో మీరు వంద రూపాయల నోటెక్కడిదీ? బాంకులో గాని విత్‌డ్రా చేశారా?" అని అసలు ప్రశ్న వేసిందావిడ.

"ఛ...ఛ....బాంకులో విత్‌డ్రా చేయలేదు. నిన్న చెప్పాను చూడు... ఓ క్లయింటు...పాల డబ్బాల బ్లాక్ మార్కెటింగ్ కేసులో అరెస్టయ్యే కేసులు



బాలకృష్ణుడు

ఫోటో: బి. మురళి ( తెనాలి )

నుండి విడుదల అయ్యాడే—అతను ఈ ఉదయం వచ్చి అడ్వాన్సిచ్చి పోయాడు."

"అంత కష్టపడి సంపాదించిన డబ్బు ఇదిగో ఇలా ఈ పనిమనిషి కాస్తా ఎత్తుకు పోయింది" అని పెదవి విరిచారు.

* * *

మందుల కొట్లో నరసమ్మ చిల్లర తీసుకొంది. చిల్లర కాగితాలు ఒచేత్తో పట్టుకోడం చాలా కష్టంగా ఉంది. గుప్పిట్లో మూస్తే నలిగి పోతాయేమో! అన్నీ కొత్త నోట్లు. రెపరెప లాడుతున్నాయి, వేయించిన అప్పడాల్లా.

నరసమ్మ నడుస్తూ నడుస్తూన్న దల్లా ఒక్కసారి ఆ గుప్పిట తెరిచి నోట్లకేసి చూసింది — చాలాకాలంగా తిండిలేని మనిషి అంగట్లో మిఠాయిలకేసి ఆశగా, ఆబగా చూసినట్లు.

ఇన్ని రూపాయలు తనవేటూ అనుకొంటేదా ఈ జీవితాని కసలు !

తన పెనిమిటి రిక్షా లాగి దాని ఇంటికి తెచ్చేది రోజుకి ముష్ఫై మూడు రూపాయలే. తాను నెలంతా అక్కడా అక్కడా అంట్లు తోమి తెచ్చేది నెలకి ఇరవై రూపాయలే.

ఈ వంద రూపాయలూ తనవయితే ! చాలా బాగుంటుంది. చక్కగా బుడ్డోడికి మందులు, పళ్ళు కొనిచ్చు. తన బిడ్డడు కూడా కలిగినోరి బిడ్డడిలా బలంగా, పచ్చగా, తయారవుతాడు. ముద్దొస్తాడు. అప్పుడంతా అన్నీ ఎత్తుకోనాకి ఇష్టపడతారు. అప్పుడు ఎముకలు గుచ్చుకోవు ఎత్తుకున్నోళ్ళకి. ఎత్తుకున్నోళ్ళు ఎముకలు గుచ్చుకొని అడే విడవాలా—అనుకొంది నరసమ్మ.

నరసమ్మ ఆ విధంగా ఆలోచిస్తుండగా ఎదురుగా ఓ పోలీసు ఎదురయ్యాడు. నరసమ్మకేసి, దాని చేతిలో రూపాయల కట్టకేసి ఆ పోలీసు బాబు అదోలాంటి అనుమానపు చూపు చూశాడు—ఎలకలకేసి పిల్లులు చూసి నట్టు, కప్పలకేసి పాములు చూసినట్టు.

తన మనసులో ఓ మాట కనిపెట్టేసి అతడలా తనకేసి చూస్తున్నాడనిపించింది నరసమ్మకి. దాంతో రూపాయల దొంతరని అతడికి కనిపించకుండా దాచేసింది.

ఒకవేళ తానేదైన ఈ వంద రూపాయలు దొంగిలిస్తే, అయ్యగారు పోలీసులకు రిపోరుటు చేస్తే ఇప్పుడూ ఈ పోలీసుబాబే తనని పట్టుకుంటాడు అనుకొంది. ఈ నోట్లు ఇంకెవరూ చూడకుండా దాచ్చడం మంచిది అని నిర్ణయించుకొని జాకెట్లోకి రూపాయల దొంతరని తోసేసింది.

అయితే రూపాయల్ని కాపాడేంత బిగుతుగా లేదు దాని జాకెట్టు. వేరే ఇళ్ళు దొరకక చాలీచాలని అద్దె ఇంట్లో కాపరం చేస్తున్న పెద్దమనిషిలా అది వేరే గతిలేక నరసమ్మ శరీరాన్ని అంటి పెట్టుకొని ఉంది.

అందుచేత నరసమ్మ ఆ రూపాయలని జాకెట్లోకి తోసిన తరవాత జాకెట్టుని బొడ్డుపైన బిగించి ముడి వేసింది, అవి కిందికి జారిపోకుండా.

మళ్ళా ఆలోచిస్తూ నడక ప్రారంభించింది.

అలవాటైన దారిలోనే నడుస్తూంది నరసమ్మ—అలవాటులేని ఆలోచనలతో !

* * *

"ఇదింకా రాలేదు." పళ్ళు పట పట కొరికారు విఠల్. "ఏం చేయాలి... ఏం చేయాలి" అని తల పట్టుకుని కూర్చొన్నారు.

"పోలీసుంకి రిపోర్ట్ చేస్తాను" అంటూ ఫోన్‌వైపు కదిలారు.

"ఏమీఅక్కర్లేదు" అంది కాంతమ్మ. "ఈవేళ ఆదివారం. దగ్గర్లో కొట్లేవీ తెరిచి ఉండవు. దూరం వెళ్ళి మందుల కొట్లో చిల్లర మార్చుకు రావాలి. అందుచేత అది అక్కడికిగాని వెళ్ళిందేమో ముందు చూసి రండి. అక్కడికి రాకపోతేమాత్రం పోలీసుంకి రిపోర్టు చెయ్యొచ్చు" అని ఆవిడ సలహా ఇచ్చింది.

"అవును సుమా...మంచి ఆలోచనే. నా బుర్ర అసలు తట్టలేదు" అనుకొన్నాడు విఠల్.

లాల్చీ తొడుక్కొని, చెప్పుల్లో కాళ్ళు దూర్చి నాలుగడుగు లేసి ఆగిపోయారు. నవ్వుకొంటూ వెనక్కి వచ్చి తన గదిలో కుర్చీలో కూర్చొన్నారు.

* * *

ఆలోచిస్తూనే అయ్యగారింటి వరకూ వచ్చేసింది నరసమ్మ. గేటు దాటిన తరువాత ఎదురయ్యారు అయ్యగారు. ఆయన తనని చూడగానే నవ్వుతూ ఎందుకు వెనక్కెళ్ళిపోయారో నరసమ్మకి అర్థం కాలేదు.

* * *

ఆ రోజు విఠల్‌గారి కళ్ళలో పోయిన డబ్బు దొరికినంత ఆనందం.

నరసమ్మ కళ్ళలో తన విజయంతో తానుకు గొప్పదే కొత్తదని అనిపించడం లేదు.

అప్పట్నుంచి విఠల్‌గారు వాళ్ళ చేతిలో చిల్లరనోట్లు లెక్క పెట్టుకోవడం మరిచిపోలేదు సుమండి ! ★